# నక్క - కొంగ

 

ఒక అడవిలో సరస్సు దగ్గర ఒక కొంగ, నక్క నివాసం ఏర్పరచుకుని కాలం గడుపుతూ ఉండేవి. ఒక రోజు నక్క బావ కొంగ ని ఎగతాళి చెయ్యాలి అని తన ఇంటికి భోజనానికి పిలిచింది. పాపం కొంగ ఇదేదో నిజమే అనుకుని సరే అని వచ్చింది.

సరే ఇక భోజనానికి కూర్చున్నాక, మన జిత్తులమారి నక్క బావ, ఒక పళ్ళెంలో పాలు పోసి కొంగ ముందు పెట్టింది. కొంగ ఏమో ఆ పాలు గుక్కెడు కూడ తన ముక్కుతో పీల్చలేకపోయింది. నక్క తన నాలుకతో పాలు అన్నీ చప్పళించింది. నక్క చేసిన మోసం కనిపెట్టి కొంగ మాట్లాడకుండా, నక్కని మర్నాడు తన ఇంటికి చేపల విందుకు రమ్మంది.

PDF created with pdfFactory trial version www.pdffactory.com

నక్క సంతోషపడి, ఆహా - రేపు విందు భోజనం అట, బాగా తిని పడుకోవచ్చు, అనుకుంది. తరువాత రోజు కొంగ ఇంటికి వెళ్ళింది మన నక్క బావ. అప్పుడు కొంగ సన్నని మూతి కల ఒక పొడవయిన కూజాలో చిన్న చిన్న చేపలు చాలా వేసి ఇదే విందు భోజనం అంది. నక్క తన మూతి కూజాలో పట్టక, చేపల్ని తినలేక సిగ్గుపడింది. కొంగ తన పొడవాటి ముక్కుతో లోపలి చేపల్ని పొడుచుకుని తిన్నది

## పిల్లలూ మరి ఈ కథలో నీతి ఏమిటి ?

**పరులను మోసము చేయువాడు తానే మోసపోతాడు అని. కాబట్టి పరులను ఎప్పుడూ మోసం చేయకూడదు.**

Keywords: Nakka Konga Katha, Neeti Kathalu, Pillala Neeti Kathalu, Baalala Neethi Kathalu, Fox, Crane, Nakka, Konga

Vamsi M Maganti
www.maganti.org
contact@maganti.org

PDF created with pdfFactory trial version www.pdffactory.com